రైల్వేలో 'కాజీపేట' క్రీడాకారులు సత్తాచాటాలి

కాజీపేట, జనవరి 26 : కాజీపేట రైల్వే క్రీడాకారులు భవిష్యత్‌లో దక్షిణ మధ్య రైల్వే జోన్ స్థాయిలో సత్తా చాటాలని సీనియర్ డీఈఈ ప్రశాంత కృష్ణ సాయి అన్నారు. కాజీపేట రైల్వే కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం క్రీడాకారులు, కళాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో రైల్వే సీనియర్ డీఎంఈ స్వరాజ్‌కుమార్, రైల్వే మజ్దూర్ యూనియన్ జోనల్ అధ్యక్షుడు కాలువ శ్రీనివాస్, ఎస్ఎంఎం అమిత్ ద్వివేద్, డీఎస్‌టీ హేమంత్‌కుమార్ పాల్గొన్నారు.

ఉర్సు దర్గా ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న పీఠాధిపతి ఉబేద్‌బాబా

కరీమాబాద్, జనవరి 26 : ఫిబ్రవరి 2 నుంచి జరగనున్న ఉర్సు దర్గా 468వ ఉత్సవాల పోస్టర్లను దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా, నవీద్‌బాబా శుక్రవారం ఉర్సులో తపక్కల్ వెల్ఫేర్ ట్రస్టు చైర్మన్ ఎంఏ జబ్బార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో చాంద్‌పాషా, మగ్దూమ్, హబీబుద్దీన్, అంజత్, దస్తగిరి పాల్గొన్నారు.

కర్పూరీ ఠాగూర్‌కు భారతరత్నపై హర్షం

నాగరాజు

హనుమకొండ చౌరస్తా, జనవరి 26 : బీహార్ రాష్ట్రానికి రెండు సార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన నాయీబ్రాహ్మణ బిడ్డ కర్పూరీ ఠాగూర్‌కు అతడి 100వ పుట్టిన రోజు సందర్భంగా భారతరత్న ప్రకటించడంపై సెలూన్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి మిడిదొడ్డి నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. నాయీబ్రాహ్మణ సమాజం తరపున బీజేపీ, ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలుపారు.

గీసుగొండ మండలంలో ఎమ్మెల్యే రేవూరి పర్యటన

గీసుగొండ : మండలంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. 15వ డివిజన్ మొగిలిచెర్ల గ్రామంలో జరిగిన క్రీడోత్సవాల ముగింపు సభలో పాల్గొని గెలుపొందిన జట్లకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం గీసుగొండ లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మరియపురం గ్రామంలో దాతల సహకారంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. మచ్చాపురం గ్రామ శివారులోని బీసీ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులకు అల్లం బాలకిశోర్‌రెడ్డి సహకారంతో దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సౌజన్య, సర్పంచ్ అల్లం బాలిరెడ్డి పాల్గొన్నారు.

'ఎక్సైజ్ సీఐపై కేసు నమోదు చేయడం తగదు'

సుబేదారి, జనవరి 26 : ఎక్సైజ్ సీఐ రమేశ్‌పై తేజావత్ బుజ్జి ఫిర్యాదు చేయడంతో గీసుగొండ పోలీసులు అతడిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయడాన్ని ఎక్సైజ్ శాఖ ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారుల సంఘం ఖండించింది. శుక్రవారం కాజీపేట దర్గా రోడ్డులోని వరంగల్ రూరల్ ఎక్సైజ్ కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మాట్లాడారు. సమావేశంలో సంఘం కోశాధికారి చంద్రమోహన్, రమేశ్ చందర్, శశికుమారి పాల్గొన్నారు.

పుస్తెలను దొంగిలించిన వ్యక్తి అరెస్ట్

గిర్మాజీపేట, జనవరి 26 : గిర్మాజీపేటలోని రేణుకా ఎల్లమ్మగుడి, శ్రీభవానీ సహిత శంభులింగేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారి పుస్తెలను అపహరించిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ బోనాల కిషన్ తెలిపారు. శుక్రవారం ఆయన ఇంతెజార్‌గంజ్ సీఐ ఎల్ పవన్‌కుమార్, ఎస్సై సాయి ప్రసన్నకుమార్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. సీసీ ఫుటేజీ, సాంకేతిక ఆధారాలతో శుక్రవారం వరంగల్ బస్టాండ్ ప్రాంతంలో నిందితుడు సంగారెడ్డి జిల్లా బుద్దేరా గ్రామానికి చెందిన వడ్డె పోశయ్య అలియాస్ రాజును పట్టుకున్నట్లు తెలిపారు. అతడి నుంచి రెండు ఆలయాల్లో దొంగిలించిన 11 గ్రాముల రెండు జతల బంగారు పుస్తెలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

'పిల్లలు విద్యలో రాణించాలి'

రాయపర్తి, జనవరి 26: గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యలో రాణించాలని సామాజిక సేవా కార్యకర్త పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామంలోని జడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి విద్యార్థులకు ఆయన ఆల్ ఇన్ వన్ పుస్తకాలు, రూ.25 వేల విలువైన బహుమతులను సర్పంచ్ లేతాకుల సుమతీ యాదవరెడ్డితో కలిసి శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం అజ్మీరా ఉమాదేవి, పలు సంఘాల ప్రతినిధులు కిరణ్‌కుమార్‌రెడ్డి, సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

హనుమకొండ సబర్బన్ : ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న సీఎండీ వరుణ్‌రెడ్డి

వరంగల్ : బల్దియా కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న గ్రేటర్ కమిషనర్, సిబ్బంది

కాశీబుగ్గ జంక్షన్‌లో నృత్యం చేస్తున్న విద్యార్థులు

సుబేదారి: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న డీసీసీ బ్యాంకు చైర్మన్ రవీందర్‌రావు

ఘనంగా గణతంత్ర వేడుకలు

- వాడవాడలా జెండా పండుగ
- జాతీయ జెండాలను ఆవిష్కరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు
- రెండు జిల్లాల్లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఆకట్టుకున్న స్టాళ్లు

హనుమకొండలోని పరేడ్ గ్రౌండ్‌లో వేడుకలో పాల్గొన్న కలెక్టర్ సిక్తా పట్నాయక్, సీపీ అంబర్‌కిశోర్ ఝా, ఎమ్మెల్యే నాయిని తదితరులు

వరంగల్‌లో డాక్టర్ మమతకు సర్టిఫికెట్ అందజేస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

ఖిలావరంగల్, జనవరి 26: చారిత్రక నేపథ్యం కలిగిన ఓరుగల్లు కోటలో 75వ భారత గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఖుష్‌మహల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన త్రివర్ణ పతాకాన్ని కలెక్టర్ పీ ప్రావీణ్య ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాల గురించి వివరించారు. వరంగల్‌లో రూ. 80 కోట్ల వ్యయంతో జిల్లా సమీకృత కార్యాలయ నిర్మాణ పనులు వేగంగా జరుగుతోందన్నారు. నర్సంపేట నియోజకవర్గం పరిధిలోని మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 93 కోట్లు, వర్ధన్నపేట మున్సిపాలిటీలో రూ. 39 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. చివరగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖతో పాటు ప్రజాప్రతినిధులు తదితరులకు కలెక్టర్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, వరంగల్ జిల్లాలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాకు చెందిన 224 మందిని ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించి ప్రశంసాపత్రాలు అందజేశారు. అంతేకాకుండా ఖిలా వరంగల్ ఖుష్‌మహల్ ప్రాంగణంలో కరీమాబాద్ ప్రభుత్వ స్కూల్, జడ్పీఎంఎస్ స్కూల్, గీసుగొండ కేజీబీవీ, చెన్నారావుపేట కేజీబీవీ, వంచనగిరి టీఎస్ఎంఎస్ విద్యార్థులు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రాంగణంలో డీఆర్డీఏ, వైద్య ఆరోగ్య శాఖ, మెప్మా, అటవీ, వ్యవసాయ, ఉద్యాన తదితర శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్ ప్రావీణ్య వీక్షించారు. అగ్నిమాపక సిబ్బంది మాక్‌డ్రిల్ చేపట్టారు. కాగా, వరంగల్ కలెక్టరేట్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను వరంగల్ సీపీ అంబర్ కిశోర్‌ఝా, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, టీఎస్ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ వరుణ్‌రెడ్డి, ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, జిల్లా రెవెన్యూ అధికారి మహేందర్‌జీతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నృత్యాలను వీక్షించారు. కార్యక్రమంలో ఆర్డీవో వాసుచంద్ర, ఏవో శ్రీకాంత్, డీపీఆర్‌వో ఎండీ అయూబ్‌అలీ పాల్గొన్నారు.

హనుమకొండ జిల్లాలో..

వరంగల్ : ఉద్యమ ఆకాంక్షలు.. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యమని హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ జాతీయ పతాకం ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరులు, భూతర రాజ్యాంగ రూపకర్తలకు జోహార్లు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వరంగల్ నగరంలో 2014 నుంచి ఇప్పటి వరకు 402 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. విలీన గ్రామాల అభివృద్ధికి రూ.280 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఉత్తమ సేవలు అందిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్, సీపీ అంబర్ కిశోర్ ఝా, గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్లు మహేందర్ జీ, రాధికాగుప్తా పాల్గొన్నారు.

బల్దియా కార్యాలయంలో..

వరంగల్ మహా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రేటర్‌లో ప్రతి రోజూ తాగునీరు సరఫరా చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఉత్తమ సేవలు అందిస్తున్న 157 మంది ఉద్యోగులకు ప్రసంశా పత్రాలను అందజేశారు. అనంతరం పబ్లిక్ గార్డెన్‌లోని టౌన్ హాల్‌పై జాతీయ జెండా ఆవిష్కరించారు. డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్, కార్పొరేటర్లు మరుపల్ల రవి, పల్లం పద్మ, సురేశ్‌జోషి, రామ తేజస్విని, ముస్కుమల్ల అరుణ, ఆదనపు కమిషనర్లు అనీసుర్ రషీద్, రవీందర్ యాదవ్ పాల్గొన్నారు.

ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో..

హనుమకొండ సబర్బన్ : వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి విద్యుత్ ఉద్యోగులకు సూచించారు. హనుమకొండలోని విద్యుత్ భవన్‌లో ఆయన జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల స్తూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 66లక్షల మంది వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తున్నామన్నారు. అనంతరం 44మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు వెంకటేశ్వరరావు, గణపతి, సంధ్యారాణి, మోహన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, జనార్దన్, సీజీఎంలు సదర్‌లాల్, అశోక్‌కుమార్, మోహన్‌రావు, కిషన్, మధుసూదన్, రాజుచౌహన్, ప్రభాకర్, రవీంద్రనాథ్, అశోక్, భీకర్‌సింగ్ పాల్గొన్నారు.

పోలీస్ కమిషనరేట్, డీసీసీబీలో..

సుబేదారి : పోలీసు కమిషనరేట్‌లో సీపీ అంబర్ కిశోర్ ఝా జాతీయ జెండా ఆవిష్కరించారు. సేవా పథకాలకు ఎంపికైన పోలీసు అధికారులు, సిబ్బందికి పతకాలను అందజేశారు. కార్యక్రమంలో డీసీపీలు దాసరి మురళీధర్, అబ్దుల్ బారి, ట్రైనీ ఐపీఎస్ శుభం నగ్రాలె, అదనపు డీసీపీలు రాగ్యానాయక్, సంజీవ్ పాల్గొన్నారు. అలాగే, నక్కలగుట్టలోని జిల్లా సహకార కేంద్రబ్యాంకు కార్యాలయంలో చైర్మన్ మార్నేని రవీందర్‌రావు జాతీయ ఆవిష్కరించారు.

వాడవాడలా వేడుకలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : , హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో గణత్రంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. వాడవాడలా జాతీయ జెండాలు ఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, పలు కూడళ్ల వద్ద ప్రజాప్రతినిధులు జెండా వందనం చేశారు. పరకాలలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించి ఆర్టీసీ డిపోలో ఏడు నూతన బస్సులను ప్రారంభించారు. అలాగే, నర్సంపేటలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జెండా ఎగురవేశారు. కాగా, వరంగల్ సిక్కులవాడ, రైల్వేస్టేషన్ ఆటో అడ్డాల వద్ద తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, 43వ డివిజన్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్, గ్రీన్‌వుడ్ పాఠశాల ఆవరణలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జెండాలను ఆవిష్కరించారు. రెండు జిల్లాల్లోని ప్రతి మండలంలో, గ్రామాల్లో గణతంత్ర వేడుకలు జరిగాయి.

ఖిలావరంగల్ : శివనగర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

గిర్మాజీపేట: జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

కరీమాబాద్: 43వ డివిజన్‌లోని గణతంత్ర వేడుకల్లో జెండా వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్

పరకాల : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

నర్సంపేట రూరల్ : క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

మడికొండలోని నమస్తే తెలంగాణ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకలో పాల్గొన్న సిబ్బంది

ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న మంత్రి పొన్నం

- ఇతర జిల్లాల ఎమ్మెల్యేలపై మంత్రి పెత్తనమేంటి...?
- విలేకరులతో మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

హుస్నాబాద్, జనవరి 26 : రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నాడని, ఆయన విధానాన్ని మార్చుకోవాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. హుస్నాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన పొన్నం ఆయన లేకుండా అభివృద్ధి పనులు చేయొద్దని ఆదేశాలు జారీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కరీంనగర్, సిద్దిపేట, హనుమకొండ జిల్లాల్లో తాను లేకుండా అభివృద్ధి పనులు ప్రారంభించొద్దని, శంకుస్థాపనలు చేయొద్దని అధికారులు, అక్కడి ప్రజాప్రతినిధులను ఆదేశించడం ఆయన నియంతృత్వ ధోరణికి నిదర్శనమన్నారు. మంత్రి తీరు వల్ల ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు విలువలేకుండా పోతోందన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో మంత్రి అజమాయిషీ ఎక్కువయిందని విమర్శించారు. ఇటువంటి ధోరణిని మానుకొని హుందాగా వ్యవహరించాలని హితవు పలికారు. అలాగే హుస్నాబాద్ నియోజకవర్గంలో కొత్త గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం పూర్తయిందని, వీటిని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్‌ల పదవీకాలం ముగుస్తున్నందున వారి హయాంలోనే జీపీ భవనాలు ప్రారంభిస్తే వారు చేసిన సేవలకు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ నెల 30వ తేదీలోపు జీపీ భవనాలు ప్రారంభించాలని, లేకుంటే సర్పంచ్‌లే ప్రారంభించుకుంటారని అన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, వైస్ వైస్‌పర్సన్ అయిలేని అనితా రెడ్డి, ఎంపీపీలు లకావత్ మానస, మాలోత్ లక్ష్మీ, జడ్పీటీసీ భూక్యా మంగ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నయీంనగర్, జనవరి 26 : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేయూసీ కూడలి వద్ద ఈ నెల 24న రాత్రి సమయంలో ఒక గుర్తు తెలియని వాహనం మునీందర్‌ను ఢీకొట్టింది. గమనించిన స్థానికులు అతడిని దవాఖానలో చేర్పించగా, చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందినట్లు చెప్పారు. అతడి కుమారుడు జీవన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ ఒకరు..

బాబు(ఫైల్)

సంగెం, జనవరి 26 : చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన ఘటన శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మొండ్రాయి గ్రామానికి చెందిన ట్రాలీ ఆటో యజమాని కడ్దూరి బాబు(27) ఈ నెల 21న రాత్రి చికెన్ తీసుకెళ్లాడు. మళ్లీ బయటకు వెళ్లి రాత్రి 10:30 గంటలకు ఇంటికి వెళ్లాడు. ఇప్పటి వరకు ఎక్కడికి వెళ్లావు అని భార్య మందలించగా, ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఆవేశంలో బాబు ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగాడు. కుటుంబసభ్యులు అతడిని ఎంజీఎం దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్సై భరత్ తెలిపారు. తండ్రి స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మేడారంలో పెట్రోల్ పోసుకుని యువకుడి ఆత్మహత్యాయత్నం

తాడ్వాయి/దామెర, జనవరి 26 : మేడారంలోని సమ్మక్క, సారలమ్మల గద్దెల ఎదుట యువకుడు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన శుక్రవారం రాత్రి జరిగింది. ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి కథనం ప్రకారం.. వరంగల్‌లోని అర్ముఖ బార్ యజమాని తన వద్ద పనిచేస్తున్న సిబ్బంది కలిసి శుక్రవారం అమ్మవార్ల దర్శనానికి వచ్చాడు. అయితే, సిబ్బందిలోని ఊరుగొండ గ్రామానికి చెందిన సతీశ్ చిన్న పొరపాటు చేయడంతో యజమాని మందలించాడు. దీంతో మనస్తాపం చెందిన సతీశ్ గద్దెల ఎదురుగా ప్రధాన గేట్ వద్దకు వచ్చి వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకొని నిప్పంటించుకున్నాడు. గమనించిన స్థానికులు, భక్తులు, పోలీసుల సహకారంతో మంటలను ఆర్పి 108 వాహనంలో ములుగు దవాఖానకు తరలించారు. 83శాతం శరీరం కాలిపోయి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కాగా, సతీశ్ కొన్నేళ్లుగా కుటుంబ సభ్యులతో వరంగల్‌లో నివసిస్తున్నట్లు స్థానికులు తెలిపారు.

భారీగా మద్యం సీజ్

ఖిలావరంగల్/కరీమాబాద్, జనవరి 26 : కాశికుంటలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు భారీగా మద్యం సీజ్ చేశారు. ఏసీపీ మధుసూదన్ కథనం ప్రకారం.. కాశికుంటలో బెల్టు షాపు నిర్వాహకుడు ఎనగందుల రాజు ఇంటిలో శుక్రవారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా రూ.1.65లక్షల విలువైన మద్యాన్ని సీజ్ చేసి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అలాగే, శివనగర్ ఏసిరెడ్డినగర్‌లోని గడ్డం రమేశ్ బెల్టు షాపుపై దాడి చేసి రూ.51 వేల విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకొని మిల్స్‌కాలనీ పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. అలాగే, మామునూరు పరిధిలో రూ.70వేల విలువైన మద్యాన్ని పట్టుకున్నారు.

16కిలోల గంజాయి స్వాధీనం

సుబేదారి, జనవరి 26 : కాజీపేట రైల్వే స్టేషన్‌లో గుజరాత్‌కు చెందిన సూర్యనారాయణ నుంచి 16కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు కాజీపేట ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్ తెలిపారు.

కార్మిక కోడ్‌లు రద్దు చేయాలి

నయీంనగర్, జనవరి 26 : కేంద్రంలో కార్మిక కోడ్‌లు, రైతు నల్ల చట్టాలను రద్దు చేయాలని సీఐటీయూ నాయకులు కోరారు. ఏఐకేఎస్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పబ్లిక్‌గార్డెన్ నుంచి కలెక్టరేట్ వరకు ట్రాక్టర్, బైక్‌లతో ర్యాలీ తీశారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు.

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరేద్దాం..

వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, వరంగల్ జిల్లా అధ్యక్షుడు అరూరి రమేశ్

న్యూశాయంపేట : మాట్లాడుతున్న అరూరి రమేశ్

న్యూశాయంపేట/ఐనవోలు, జనవరి 26 : పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేద్దామని మాజీ ఎమ్మెల్యే, వరంగల్ జిల్లా అధ్యక్షుడు అరూరి రమేశ్ అన్నారు. గ్రేటర్ 3వ డివిజన్ పరిధి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో హంటర్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ల అభివృద్ధిలో ఎక్కడా రాజీ పడొద్దన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రాజు, కార్పొరేటర్ షీబా-అనిల్, పీఏసీఎస్ చైర్మన్ హరికృష్ణ పాల్గొన్నారు. అలాగే, ఐనవోలులోని పార్టీ కార్యాలయంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావుతో కలిసి వర్ధన్నపేట మున్సిపల్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరూరి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కేసీఆర్ సర్కారు ఆధ్వర్యంలో రూ.298.81కోట్లు ప్రత్యేక నిధులు తీసుకొచ్చినట్లు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో మరింత సత్తా చాటి బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ అరుణ, వైస్ చైర్మన్ ఏలేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

'ఎస్సార్'లో ముగిసిన వేడుకలు

హసన్‌పర్తి, జనవరి 26: అనంతసాగర్‌లోని ఎస్సార్ యూనివర్సిటీలో స్ప్రూర్తిరిల్ -24 వేడుకలు శుక్రవారం ముగిశాయి. మూడు రోజులపాటు విద్యార్థుల రంగోలీ, ముగ్గుల పోటీలు, లైవ్ బ్యాండ్, ట్రెజర్ హంట్, రాంప్ వాక్ కార్యక్రమాలు నిర్వహించారు. ముగింపు వేడుకలకు ప్రముఖ గాయకులు రామ్ మిర్యాల, సింధూజా శ్రీనివాసన్, శ్రీనివాస్ భరద్వాజ్ హాజరై తమ పాటలతో విద్యార్థులను ఉర్రూతలూగించారు. అనంతరం విజేతలకు చాన్స్‌లర్ వరదారెడ్డి, వైస్ చాన్స్‌లర్ దీపక్‌గార్గ్ బహుమతులు అందించారు.

పాట పాడుతున్న గాయకుడు రామ్ మిర్యాల.. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★అతి తక్కువ ధరలో ప్లాట్లు.. 121 చ.గజాల ప్లాటు రూ. 2,40,000/- యాదగిరి గుట్ట దగ్గర @ ఆలేరు (EMI కలదు) స్పాట్ రిజి||-100% వాస్తు, ఫెన్సింగ్, గేటు, సెక్యూరిటి కలదు. సెల్: 9030769178
NTW-323116

HOUSE FOR SALE

★ WGL, కొత్తవాడ, లక్ష్మీగార్డెన్స్ ఫంక్షన్ హాల్ దగ్గర గ్రౌండ్‌ఫ్లోర్ :1 - సింగిల్ బెడ్ రూం & 1- డబుల్ బెడ్‌రూం, 1st ఫ్లోర్ 2-పోర్షన్స్, డబుల్‌బెడ్ రూమ్, పెంట్‌హౌస్ 1 - డబుల్ బెడ్‌రూం, పార్కింగ్ సౌకర్యం, గ్రౌండ్‌ఫ్లోర్ 1 కార్ & 3 బైక్స్, సెల్ : 9704643450/9652979107
KMM-10571

★ WGL, కొత్తవాడ, లక్ష్మీగార్డెన్స్ ఫంక్షన్ హాల్ దగ్గర గ్రౌండ్‌ఫ్లోర్ విత్ పార్కింగ్, 3- కార్స్ పార్కింగ్ & 10 బైక్స్ పార్కింగ్, గ్రౌండ్ ఫ్లోర్ 2 డబుల్ బెడ్ రూమ్స్, 1st ఫ్లోర్ - 3 డబుల్ బెడ్‌రూమ్స్, IInd ఫ్లోర్ -3 డబుల్ బెడ్‌రూమ్స్ సెల్ : 9704643450/9652979107
KMM-10570

HOSTEL FOR SALE